## రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం

**విశాలాంధ్ర-వేంపల్లె:** వైఎస్సార్ జిల్లా వేంపల్లె మండలం ఇడుపుల పాయ గ్రామ పంచాయతీ పరిధిలోని వీరన్నగట్టుపల్లె గ్రామంలో రెండోరోజు బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కలియతిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. సంక్షేమ పలాలు అందుతున్నాయా లేదా అంటూ వాకబు చేశారు. ఇందుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామానికి విచ్చేసిన అవినాష్‌రెడ్డికి పూలవర్షం కురిపించారు. మహిళలు తిలకందిద్ది హారతులు పట్టారు. అనంతరం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తికావస్తోందన్నారు. 2019 ఎన్నికలకు ముంది ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో నెరవేరాయన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనే మా భవిష్యత్-జగనే మా నమ్మకం స్టిక్కర్ కార్యక్రమానికి ప్రజలు ఘనస్వాగ తం పలుకుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు తీయడంతో మరోసారి జగనే ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్ష చూస్తే రాబోవు కాంలో మళ్లీ వైసీపీ ప్రభుతం అధికారం చేపడతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చైర్మన్ చిన్నప్ప

**విశాలాంధ్ర-పులివెందుల:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజుల్లా, కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, కోడి రమణలు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 21, 22వ వార్డులలో వారు జగనే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి స్టిక్కర్లు అతికించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్ల వ్యవధిలో ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాయన్నారు. జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనవి విధంగా వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. దీంతో ముఖ్యమంత్రి జగన్‌కు దేశ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలోనూ కూడా సీఎం జగన్ అందించిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. దీంతో రాష్ట్ర ప్రజలు జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్ష మెండుగా ఉందన్నారు. అందుకే జగనన్నే మా భవిష్యత్, జగనన్నే మా నమ్మకం అన్న కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని వారు వెల్లడించారు.

## హిజ్రాకు గాయాలు

**విశాలాంధ్ర - వల్లూరు :** వల్లూరు మండల పరిధిలోని ఏవో బాయపల్లి గ్రామం వద్ద బుధ వారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో హిజ్రాకు తీవ్ర గాయాలయ్యాయి. కమలా పురంకు చెందిన హిజ్రాకు ప్రమాదంలో రెండు పాదాలు పూర్తిగా నుజునుజు అయ్యాయి. స్థానికులు 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## విద్యార్థులకు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్‌పై అవగాహన



**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** నేడు కడప బాలాజీ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ కళాశాలలో టెక్ వేద టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు సందర్శిం చారు. విద్యార్థులకు ట్రైనింగ్స్ అండ్ ప్లేసెమెంట్స్ యొక్క ప్రాధాన్యత వివరించి అక్కడ విద్యార్థులకు మా యొక్క ప్రత్యేకతల పై అవగాహన కల్పించారు. కడప జిల్లాలో 2 సంవత్సరాలుగా కంప్యూటర్ కోర్సెస్ ట్రైనింగ్స్ ఇస్తూ ప్లేసెమెంట్స్ కి గైడెన్స్ ఇస్తున్నామని, ఎస్‌వీసీఈ కాలేజీ విద్యార్థులకే కాకుండా కడప జిల్లా లో ఇతర కాలేజీ విద్యార్థులకు కూడా ఇటువంటి శిక్షణ అందించి వారి ఉద్యోగ ప్రయత్నాలు సఫలీకృతం చేయటమే టెక్ వేద టెక్నాలజీస్ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రిన్సి పాల్ వీర సుదర్శన రెడ్డికి, హెడ్ అఫ్ కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ జి.శ్రీనివాసులు, హెడ్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ డిపార్ట్మెంట్ పి.ఏ. రమేష్ హెడ్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ బి. ప్రవీణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సునీల్, కిషోర్,దినేష్ పాల్గొన్నారు.

## మట్టి నమూనాలు సేకరించాలి



**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు బుధ వారం పోరుమామిళ్ల డివిషన్లోని ఐదు మం డలాలకు సంబంధిం చిన ఆర్బిక్ అసిస్టెంట్లు, మండల వ్యవసాయ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ వారాన్ని మట్టి ఆరోగ్యం, పరీక్షవారంగా పరిగణించి గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించి జిల్లా మట్టి పరీక్ష కేంద్రానికి రైతుల వారి వివరాలతో పంపించాలని ఇందులో భాగంగా మట్టి పరీక్ష వివరాలను అనుసరించి దీనికి అనుగుణంగా ఎరువులు వాడవల్సింది రైతు సోదరులకు ఆర్బికెల ద్వారా వివరిం చారు. వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్నటువంటి పీఎం కిసాన్ రైతు భరోసా ఎరువుల పంపిణీ తదితర అంశాలను కూడా ఆర్బికే వారిగా సమీక్ష నిర్వహించారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** పోరుమామిళ్ల పట్టణంలో ఎమ్మెల్సీ డి సి. గోవిందరెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ సుధా ఆదేశాల మేరకు 4 వ సచివాలయం పరిధిలో ఎంపీటీసీ గురప్ప, సచివాలయం కన్వీనర్ చిన్న గురప్ప నేడు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం రంపాల్ రోడ్డు, చిత్తానంద నగర్ వీధులలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సుపరిపాలన వివరించి ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు. పేదలు మహిళలు వృద్ధులు, సీఎం జగనన్న సుపరిపాలన ద్వారా తమకు ఎంతో మేలు చేకూరిందని శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్ అన్న కొనసాగాలని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి.భాషా, పోరుమామిళ్ల మండలం సచివాలయ కన్వీనర్ అధ్యక్షుడు కల్లూరు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు వసంతరాయులు, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలపై..

# 14 నుండి సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

**విశాలాంధ్ర-కడప రూరల్ :** మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ సిపిఎం పార్టీలు ఈ నెల 14 నుండి దేశ వ్యాప్తంగా ప్రచార భేరి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెహ్మాన్ రెడ్డిలు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రచార బేరికి సంబంధించిన గోడపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద విధానాలపై అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని అన్నారు. బీజేపీ పాలకులు మోడీ, అమిత్ షా, నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు కూడబెడుతున్నారని ఆరోపించారు. దేవుని, దేశభక్తి పేరుతో భౌతిక వాదులు, ప్రజాస్వామ్యవాదుల పైన దాడులను అరికట్టాలని శాంతియుత పద్ధతిలో ఆందోళన చేస్తున్న వారిపై మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. మోడీ ఆంధ్రప్రదేశ్ కు చేస్తున్న ద్రోహం అంతా అంతా కాదని ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయడంలోను విభజన సాక్షిగా పార్లమెంటులో చేసిన హామీలు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు పోలవరం నిధులు రైల్వే జోన్ లో ఏర్పాటులోనూ నవరత్నాల్లో ఒకటైన విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహంమంటున్నదని ఆరోపించారు. మోడీ ఆదేశాలకు తలొగ్గి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి జి హుజూర్ అంటూ గంగవరం, కృష్ణపట్నం వంటి ఓడరేవులను, హైడ్రో విద్యుత్ ప్రాజెక్టులను, సోలార్ విద్యుత్ కోసం కోట్ల విలువైన భూములను ఆదానికి సమర్పించుకుంటుందని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి రైతులకు భారాలను మోపుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, జి వేణుగోపాల్, కే.సిబాదుల్లా, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, మైనుద్దీన్, లింగన్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, దస్తగిరి రెడ్డి నాయకులు చంద్రారెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

- 3500 మందికి గాను 1300 మంది పనులకు హాజరు
- ఉద్యానపంటల సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** మండలంలోని కదిరివారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో కొన సాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం ద్వామా ఏపీడీ ఖాదర్‌బాష పరిశీలించారు. అనంతరం ఆయన ఎర్రగుంట్లలోని కార్యాల యంలో ఏపీఓ నాగసులోచన, ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇదిలా ఉండగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబం దించి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4కోట్ల విలువైన పనులు చేపట్టాలన్నది లక్ష్యంగా ఉంది. ప్రస్తుతం ఈ మాసంలో (ఏప్రిల్) రోజుకు 3500 మందికి ఉపాధి పను లు చూపించాల్సి ఉండగా బుధవారం కేవలం 1300మంది మాత్ర మే హాజరై నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధి పనులకు వెళ్లేందుకు కూలీలు వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం.

**ఉద్యాన పంటల సాగుకు దరఖాస్తుల ఆహ్వానం:** మండలంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు వీలుగా ఉపాధి హామీ పథకం ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పథకం ఏపీఓ నాగసులోచన తెలిపారు. ఐదు ఎకరాలలోపు పొలం ఉన్న ఉత్సాహం కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. చీనీ, మామిడి, సన్ననిమ్మ, సపోట, జామ, డ్రాగన్ (ఫ్రూట్స్) వంటి పంటల సాగుకు ఈ అవకాశం ఉందని ఆమె వివరించారు. సదరు రైతులకు మూడేళ్ల పాటు కూలీల ఖర్చుల మొత్తాలను వారి ఖాతాల్లో జమయ్యే వెసులుబాటు ఉందన్నారు. ఆసక్తి గల కర్షకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటుచేయాలి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యల పరిష్కారంకై అధికారులతో, యూనియన్‌తో కమీషనర్ జాయింట్ మీటింగ్ వేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ దినదినం పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ పర్మినెంట్ కార్మికుల సమస్యలు పెరుగుతున్నాయే తప్ప ఏ ఒక్కటి పరిష్కారంకు నోచుకోవడం లేదన్నారు. ఏడాది గడిచిన కార్మికులకు అందివ్వాల్సిన యూనిఫాం, చెప్పులు, సబ్బులు, టవాలు, నూనే అందివ్వడంలో జాప్యం తగదన్నారు. ప్రతి సోమవారం కార్మికులకు మస్టర్ డివిజన్ కార్యాలయం ఎదుట వేసి సమస్యలు విధుల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. అనంతరం అసిస్టెంట్ కమీషనర్‌కు డిమాండ్ల నోటీస్‌ను అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పట్టణ నాయకులు రూబెన్, సురేష్, మధు, రాజేష్, బొజ్జ ప్రసాద్, నిర్మళ, ప్రమీళ, సరోజ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకనా కేంద్రంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : ఎస్టీయు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** పదవ తరగతి పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు మెరు గైన సౌకర్యాలు కల్పించా లని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు పి.రమణారెడ్డి, జి.చెన్న కేశవరెడ్డిలు డీఈవో వై.రాఘవరెడ్డిని కోరారు. బుధవారం కడపలోని డిఇవో కార్యాలయంలో డిఇవోను కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ఉపాధ్యాయులకు చల్లని త్రాగునీరు,గాలి,వెలుతురు వచ్చే విధంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.పసి పిల్లలున్న తల్లులకు,గర్భిణీ స్త్రీలకు,దీర్ఘకాలిక వ్యాధులున్న వారిని మూల్యాంకన విధులనుండి మినహాయింపు నివ్వాలన్నారు. అదే విధంగా అంగవైకల్యం కలవారిని,58 సంవత్సరాలు పైబడిన వారికి కూడా మినహాయింపు నివ్వాలన్నారు. కొంత మంది ఉపాధ్యా యులకు మూల్యాం కన విధులకు మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రత్యేక సహాయకు లుగా దగ్గరగా పనిచేస్తున్నవారిని నియమించులాగున చర్యలు తీసుకోవా లన్నారు. డిఇవో స్పందిస్తూ,నిబంధనల మేరకు ఉపాధ్యా యులకు ఇబ్బందు లు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు.డిఇవోను కలిసిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.బాలగంగిరెడ్డి, ఆదినారాయణ రెడ్డిలు ఉన్నారు.

## ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఇంకో పార్టీలో చేరడం అనైతికం

**విశాలాంధ్ర - కమలాపురం :** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ ఉత్తమా రెడ్డి, నగర పంచా యతీ వైస్ చైర్మన్ లు మహమ్మద్ సాదిక్, మారుజోళ్ళ శ్రీనివాసరెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్.సి ఫుల్లారెడ్డిలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఇంకో పార్టీలో చేరడం అనైతికమని 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల రాజీనామా చేశారు. ఆ పార్టీ నాయకులు ఇది జీర్ణించుకోలేక ఆమె సంతకం ఫోర్జరీ అం టూ ఆమె రాజీనామా చేయలేదంటూ నగర పంచాయతీ కార్యాలయం వద్ద నానా రభస చేయడం సరైన పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకొని నిజాలు మాట్లాడడం ఆ పార్టీ నాయకులు నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మస్తానయ్య, శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

**విశాలాంధ్ర - కమలాపురం :** నగరంలోని 03.19 08. వార్డ్ తో పాటు మండల పరిధిలోని పోడదుర్తి జై కొత్తపల్లి కే కొత్తపల్లి మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి జడ్పీటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి మండల ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి రాష్ట్ర మైనార్టీ వెల్ఫర్ సభ్యుడు హిద్ యతుల్లా ఎస్ ఆర్ టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు పథకాలు వారి కుటుంబానికి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ఇంటికి మన నమ్మకం నువ్వే జగనన్న అనే స్పీకర్ అతికించారు. ఈ కార్యక్రమంలో పైజుల్, ఇర్ఫాన్ భాష రెడ్డి జంగం రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి రాముడు, చంద్ర, మస్తాన్ గంగాధర్ రెడ్డి, షారూక్ ఖాన్ నాసిర్ షామీర్. గృహ సారుదులు వాలంటరీలు లీడర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలువలేని పదవులు ఎందుకు?

### అందుకే రాజీనామా చేస్తున్నా.. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్రారెడ్డి ఆవేదన

**విశాలాంధ్ర-వేంపల్లె:** జగనన్నా.. మా భవిష్యత్ నున్నా.. నీపై నమ్మకం కుదరలేదన్నా.. విలువలేని పదవులు ఎందుకన్నా.. మా బాధలు అవినాష్‌రెడ్డికి చెప్పుకున్నా ఫలితంలేదన్నా.. అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నా అంటూ వృషభాచలేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ జయచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీలో కీలకనేతగా వ్యవహరించిన జయచంద్రారెడ్డి ఒక్కసారిగా పార్టీకి రాజీనామా ప్రకటన పార్టీలో నాయకులు, కార్యకర్తలను కలవరపాటుకు గురిచేసింది. పైగా నాలుగేళ్ల పాసనలో జగన్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే సమయంలో మా భవిష్యత్ నువ్వే, మా నమ్మకం నువ్వే జగనన్నా అంటూ ఇంటింటికీ స్టిక్కర్లు అతికించే సమయంలో జయచంద్రారెడ్డి రాజీనామా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి బుధవారం మీడియా మాట్లాడుతూ తనకు కార్యకర్తలే శిరోధార్యమన్నారు. కార్యకర్తల సలహాలు, సూచనలు లేనిదే తాను ఏపనచేయలేనన్నారు. అటువంటి కార్యకర్తల కోసం తాను పోరాడుతున్నానన్నారు. ఏడాదిన్నరగా తనకు పలు రకాల సమస్యలు ఎదురయ్యాయన్నారు. ఈ విషయాన్ని అనేక మార్లు కడప ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఒక్కసారి ముఖ్య మంత్రి జగన్ అప్పాయింట్‌మెంటు ఇప్పించమని మొరపెట్టు కున్నా నా ఆవేదన ఎవ్వరూ పట్టించుకోలేదని వాపోయారు. ఇక్కడి ద్వితీయ శ్రేణి నాయకులు పరిస్థితి దేవుడు వరమిచ్చినా పూజారి వరమి వ్వడన్న చందంగా తయారనన్నారు. తనను నమ్మిన కార్యకర్తల సమస్యలు తీర్చలేనప్పుడు తనకు ఈ పదవులు ఎందుకని బాధపడుతున్నారన్నారు. వైసీపీకి రాజీనామా చేసి మరోపార్టీలో చేరబోతున్నారా అన్న ప్రశ్నకు కార్యకర్తల అభీష్టంమేరకు తన నిర్ణయం ఉంటుందని సమాధానమిచ్చారు. మరోపార్టీలో చేరతానా లేదా అన్న అంశం త్వరలో ప్రకటిస్తానని జయచంద్రారెడ్డి వెల్లడించారు.

# ఇచ్చేది గోరంత - దోచేది కొండంత: తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లె:** ఇచ్చేది గోరంత లాక్కునేది కొండంత అంటూ కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి తులసిరెడ్డి జగన్ పాలనపై షటైర్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలన గురించి చెప్పాలంటే మట్టిముంత ఇచ్చి వెండి చెంబు లాక్కున్నట్లుగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో బటన్ నొక్కడం ఒకటి ఆనవాయితీగా వస్తోందన్నారు. బటన్ నొక్కడం ద్వారా ఇస్తున్నది గోరంతైతే వస్తువుల మోత ద్వారా ధరల వాత ద్వారా కొండంత లాక్కుకుంటున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఆ మాత్రం దానికి దాన వీర శూర కర్ణుని ఫోజు ఎందుకని ప్రశ్నించారు. ఇది చాలక ప్రకటల రూపంలో సొంత మీడియాకు ప్రభుత్వం నిధుల మళ్లించడం దారుణమన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా ఇచ్చేది జానడైతే ఆర్టీసీ, కరెంటు చార్జీల పెంపు, ఇసుక, సిమెంటు పెట్రోల్, డీజిల్ నిత్యావసరాల ధరల పెంపు, చెత్తపన్ను తదితర మోతల ద్వారా లాక్కుకుంటున్నది బారెడన్నారు. అమ్మఒడి నాన్న బుడ్డికి చాలడంలేదన్నారు. కుండకు బొక్కపెట్టి, కుండలో నీళ్లు పోస్తే లాభమేంటి అని ఆయన ప్రశ్నించారు. జగన్ వ్యవహారశైలిని చూపిన తర్వాత చాక్లెట్ ఇవ్వొద్దు నెక్లెస్ గొలుసు దొంగలించవద్దంటూ ప్రజలు వాపోతున్నారని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. త్యావసరాల ధరలు అందుబాటులో లేకపోవడంతో మహిళలు మండిపడుతున్నారన్నారు. జీతాలు సక్రమంగా అందలేదంటూ ఉద్యోగులు ఉడికిపోతున్నారన్నారు. ఇక నిరుద్యోగులు నిరాశ నిస్పృహలతో జగన్ పాలనపై నిప్పులు చెరుగుతున్నారన్నారు. నిధులు అందివ్వకపోవడంతో సర్పంచులు నలసలకాగుతున్నారన్నారు. కల్తీ మద్యంతో మందుబాబులు ఆగ్రహిస్తున్నారన్నారు. ఈ విధంగా ప్రజలు నానా అవస్థలు పడుతుంటే ఇక జగనే మా భవిష్యత్ అంటూ ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్ అతికించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, దివ్యాంగుల కార్పోరేషన్లు నిధులు లేక స్వయం ఉపాధిని అమలు చేయనికారణంగా ఆయా వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రం అప్పుల కుప్పయిందన్నారు. అరాచకంలో ఆఫ్ఘనిస్తాన్‌ను మించిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జీవనాడి ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాజధానిలేని రాష్ట్రమైందన్నారు. ప్రత్యేకహెూదా ఊసేలేదన్నారు. రాష్ట్రంలో గన్, గంజాయి కల్చర్ రాజ్యమేలుతోందన్నారు. ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈ దరిద్రం పాలన ఎప్పుడెప్పుడు రాష్ట్ర వదలిపోతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

**విశాలాంధ్ర-తొండూరు:** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సర్పంచు మార్తల గురు మోహన్ రెడ్డి అన్నారు. తొండూరు మండలం బోడివారిపల్లె గ్రామంలో మల్లెల యూనిట్ కు సంబందించి మార్తల రామకృష్ణా రెడ్డి గారి చీని నిమ్మ చెట్లకు 4000 లీటర్ల ద్రవజీవామృతం తయారు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం చాలా మంచిది ఎందుకంటే ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూమి ఆరోగ్యం బాగుపడుతుం దన్నారు. ప్రకృతి పర్యావరణము సురక్షితంగాఉంటుందని, ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. అంతే కాకుండా రైతులు తక్కువ ఖర్చులతో పంటలు పండించుకోవడం జరుగుతుందన్నారు. అనంత రం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యన్‌డిఏఐవి రమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో "ద్రవజీవామృతం" ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. ప్రతి 10రోజులకు ఒక సారి పంట పైన పిచికారీ గాని, భూమి నీటిద్వారా పారించడం ద్వారా గాని వాడినట్లయితే అనేక రకాల ఉపయోగపడి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. విజయ్ కుమార్ రెడ్డి, సుధీర్ కుమార్‌లు మాట్లాడుతూ రసాయన వ్యవసాయం చేయడం ద్వారా భూమి నిస్సారంగా మారి, బండబారిపోవడం జరుగుతుందన్నారు. రైతులు ఏకపంట విధానం కాకుండా పలు పంటలు వేసుకుంటే ప్రధాన పంటఏదైతే ఉందో ఆ పంటకు చీడ పీడలు రాకుండా నివారించుకోవచ్చన్నారు. కనుక తప్పనిసరిగా అంతర పంటలు వేసుకోవడం మరచిపోవద్దన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుజాత, గాయత్రి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కూడలి నందు వాలంటరీ గోపి అధ్యక్షతన ఏర్పాటుచేసిన చల్లివేంద్రాన్ని కొనిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ చలివేంద్రం వేసవిలో ప్రజలకు ఉపయోగపడుతుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తపల్లెలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఎండా కాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మజ్జిగ, చలివేం ద్రాలు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. ప్రొద్దుటూరు పట్టనంలో 6చలివేంద్రాలు ప్రారంభించడం జరిగిందని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గురుమోహన్, నరసింహులు, వైకాపా యువనాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డితో పాలు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ కత్తి సుజాత ఆధ్వర్యంలో జగనన్న మీరే మా భవిష్యత్తు మా నమ్మకం అన్న కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్టలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను తెలిపి మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం నుండి ఏవైనా పథకాలు అందుకున్న వెంటనే మీకు అందేలా చూస్తామని కత్తి సుజాత భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికి కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్నటువంటి నవరత్నాలు పథకాలు ప్రతి ఒక్కరికి చేరువ అవుతూ ఉన్నాయని గ్రామ ప్రజలు తెలపడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ సచివాలయంలో ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. జగనన్న మీరే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మనమంతా ముఖ్యమంత్రికి అండగా ఉండి రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిం చుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కత్తి సుజాత తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ రఘురాం రెడ్డి, మహిళలు వైయస్సార్సీపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆమె తెలిపారు.

## పుణ్యకార్యం ఇఫ్తార్

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పురస్కరించుకొని జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహీర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మారుతి నగర్ లోని జన వికాస్ సేవా సమితి కార్యాలయంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ ప్రముఖ వైద్యులు సహాయం ఎంఎం హాస్పిటల్ అధినేత డాక్టర్ మహబూబ్ పీరా.. డాక్టర్ ఆసిఫ్.. డాక్టర్ రబ్బాని తదితరులు హాజరై మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందువులు, ముస్లింలు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాటం

**విశాలాంధ్ర- బద్వేలు:** మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో పోరాటాలు కొనసాగించాలని సిపిఎం, సిపిఐ నాయకులు కే శీను, వి.వీరశేఖర్‌లు ఈనెల 17వ తేదీన బద్వేల్ పట్టణంలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనము నందు సిపిఎం. సిపిఐ నాయకులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కే. శీను, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి వీర శేఖర్ మాట్లాడుతూ మోడీ ఆదేశాలకు తలొగ్గి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి జి హుజూర్ అంటూ గంగవరం, కృష్ణపట్నం వంటి ఓడరేవులను, హైడ్రో విద్యుత్ ప్రాజెక్టులను, సోలార్ విద్యుత్ కోసం కోట్ల విలువైన భూములను ఆదానికి సమర్పించుకుంటుందని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి రైతులకు భారాలను మోపుతున్నదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, పివి రమణ, సిపిఎం నాయకులు పి చాంద్బాషా, ముడి యం చిన్ని, ఈ రమణ, పొంగూరు నాగరాజు, గంగనపల్లి నాగా ర్జున, ఎం నరసింహా, సగిలి రాయప్ప, రాజగోపాల్, పిసి కొండ య్య, గంప సుబ్బరాయుడు, గౌతమి, అనంతమ్మ, మస్తాన్ బి పాల్గొన్నారు.

# విశాలాంధ్ర
## వైఎస్ఆర్ కడప జిల్లా



### గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

**విశాలాంధ్ర - మైదుకూరు :** మైదుకూరు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో బుధవారం మధ్యాహ్నం మైదుకూరు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఇందులో భాగంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించేది మోడీ గారే మరియు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం బడి పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో అమ్మ సేవా సమితి సంస్థ సంఘ సేవకులు శివశంకర్ జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి మండల అధ్యక్షుడు రామకృష్ణ బిసి మండల అధ్యక్షులు దేవేంద్ర మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### దుస్తుల పంపిణీ

**విశాలాంధ్ర-వేంపల్లె:** వేంపల్లె భవితా కేంద్రంలో బుధవారం సెహత్ మండ్ ఫౌండర్ నిజాముద్దీన్, సంఘమిత్ర, ప్రెసిడెంట్ సిరాజుద్దీన్‌ల ఆధ్వర్యంలో చిన్నారులకు వారి తల్లులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు షాహిత్, ప్రధానోపాధ్యాయురాలు ఖాజీసర్వీన్‌లు మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులను ప్రోత్సహిస్తునటువంటి సెహత్ మండ్ ఫౌండేషన్ సేవలు గొప్పవన్నారు. చిన్నారులకు ఎటువంటి సహాయం అందివ్వటానికి ముందుంటామని తెలిపారు. చిన్నారులు అందరూ కూడా రంజాన్ జరుపుకోవాలని ఆకాక్షించారు. దాతల సాయం మరువలేనిన్నారు. కార్యక్రమంలో ఐఆర్‌టిఈ యశోద, ప్రకాశిరెడ్డి, అబ్దుల్ ఖాదర్, సుజాత, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఎస్ఐ చిరంజీవి బదిలీ

**విశాలాంధ్ర-పులివెందుల:** ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవి ప్రొద్దుటూరు రూరల్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. చాలా కాలం పాటు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన చిరంజీవి విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించేవారు. అసాంఘిక శక్తులు, అరాచకాల పట్ల ఆయన ప్రత్యేక చొరవ చూపి వాటి నిర్మూలను విశేష కృషి చేసిన ఎస్ఐగా ఆయన పేరుతెచ్చుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య పట్ల చిత్తశుద్ధితో కృషి చేసిన చిరంజీవి బదిలీ ఈ ప్రాంత ప్రజలను ఆవేదనకు గురిచేసింది. చిరంజీవి పదోన్నతి వస్తే తిరిగి పులివెందులకే రావాలని తాము కోరుకుంటున్నట్లు ప్రజలు ఈ సందర్భంగా వెల్లడించారు.

### ఎమ్మెల్సీలతో వైఎస్సార్ టీఎఫ్ నేతల బేటీ

**విశాలాంధ్ర-పులివెందుల:** తూర్పు, రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డి,లో బుధవారం పులివెందుల ప్రాంత వైఎస్సార్ టీఎఫ్ నాయకులు బేటీ అయ్యారు. శాసన మండలి సభ్యులుగా వారి ప్రమాణ స్వీకారానికి హాజరైనట్లు వారు వెల్లడించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని అభినందించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీను కలుసుకున్న వారిలో వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు సికె వెంకటనాథరెడ్డి, ప్రశాకర్‌రెడ్డి, వైఎస్సార్ గురుకుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండ్లపల్లి నజురుల్లా, అవుస్మా, సుభాష్, ప్రసాద్‌లు ఉన్నారు.

### మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**విశాలాంధ్ర-కొండాపురం:** మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం జమ్మలమడుగు శాసనసభ్యులు డా.సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు ప్రజలు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేగడిపల్లె ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, రేగడిపల్లె విశ్వనాథ్‌రెడ్డి, రామిరెడ్డిపల్లె సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, తాళ్ల ప్రొద్దుటూరు హరినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్రలో పాల్గొన్న దేవగుడి భూపేష్

**విశాలాంధ్ర-కొండాపురం:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు 2రోజులుగా పాదయాత్రలో పాల్గొన్న భూపేష్ రెడ్డి పెద్ద పప్పూరు నందు గల అశ్వర్థ నారాయణస్వామి దేవాలయం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్టాలపల్లె మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ రెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో అంగన్వాడీలు

## టీఏ, డీఏ బిల్లులు అందని వైనం- కూరగాయల బిల్లులు అంతే
## అయోమయంలో కార్యకర్తలు- అధికారిణి నిర్లక్ష్యపు సమాధానం

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** ఎన్నో ప్రయోజనాలు ఆశించి దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వాలు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాయి. వీటి ద్వారా గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రూ.వేల కోట్లు వెచ్చించి నడుపుతున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే పాలకుల నిర్లక్ష్యమో, ఉన్నతాధికారుల అలసత్వమో తెలియదు కానీ నిర్వహణలో చోటుచేసుకుంటున్న సమస్యలపై స్పందించే వారు కరువయ్యారు. కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. వీరికి సకాలంలో వేతనాలు అందని వైనం ఒక వైపు అయితే టీఏ, డీఏ బిల్లులు ఏళ్ల తరబడి అందకపోవడం గమనార్హం. వీరికి కూరగాయల బిల్లులు సకాలంలో అందకపోవడం, వంటగ్యాస్ సరఫరా లేకపోవడంతో కేంద్రాల నిర్వహణ తమకు భారంగా మారిందని కార్యకర్తలు వాపోతున్న తీరు అంగ న్వాడీల దుస్థితికి దర్పణం పడుతోంది. అలాగే గర్భవతులకు నిర్వహించిన సీమంతాల బిల్లులు సైతం అందడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమలాపురంలోని కార్యాలయంలో పనిచేసే కొందరు అంగన్వాడీ కార్యకర్తల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న ట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ జవాబుదారీతనం లోపించడంతో పాటు నిర్లక్ష్యపు సమాధానాలు అధికమయ్యాయని కొందరు కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తు న్నారు. అంతర్జాలంలో బిల్లుల నమోదుకు సంబంధించి కార్యకర్తలు ఎవరైనా ఆ కార్యాలయాన్ని సంప్రదిస్తే అక్కడ పనిచేసే ఓ ఉద్యోగి ఇష్టారీతిగా సమాధానం ఇస్తున్నట్లు విమర్శ ఉంది.

**సమస్యలతో సతమతం:** అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల సంఘం (ఓ యూనియన్) ప్రతినిధులు లక్ష్మీదేవి, సుబ్బలక్షుమ్మ వాపోయారు. బుధవారం వారు ఇక్కడ విశాలాంధ్ర అడిగిన పలు అంశాలపై స్పందించారు. 2021 నవంబర్ నుండి మార్చి 2022 వరకు తమకు సంబందించిన బిల్లుల వివరాలు అంతర్జాలంలో ల్యాప్స్ కావడంతో తాము నష్టపోయామని గుర్తుచేశారు. ఈ విషయంపై తాము ఫిర్యాదు చేసినా సమాధానంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయల బిల్లులు ఇవ్వడం లేదని, వంటగ్యాస్ సరఫరా ఆగిందని వారు గుర్తుచేశారు.అలాగే టీఏ, డీఏ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని వివరించారు.

**అధికారిణి నిర్లక్ష్యపు సమాధానం:** అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ కోరేందుకు కమలాపురంలోని ఐసీడీఎస్ సీడీపీఓ సుజామణిని సెల్‌ఫోన్ ద్వారా సంప్రదించగా ఆమె నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. కార్యకర్తల టీఏ, డీఏ బిల్లులు బడ్జెట్‌లో ఉంచామని, కూరగాయలు, వంటగ్యాస్ బిల్లులు చెల్లిస్తున్నామని చెబుతూ అంతర్జాలంలో ఎర్రర్ చూపుతున్న కారణంగా ఆ సమయంలోని బిల్లులు కనిపించడం లేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా అవసరమైన వివరాలను కార్యాలయంలోని సదరు విభాగంలో తెలుసుకోవాలని, తనకు ఇతరత్రా పనులు ఉన్నాయంటూ సెల్‌ఫోన్ కట్ చేయడం ఆమె పనితీరుకు మచ్చుతునకగా అభివర్ణించవచ్చు. పాత్రికేయులకే సరైన సమాధానం, వివరాలు ఇచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్న సదరు అధికారిణి అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పట్ల ఏ విధంగా స్పందించి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. జిల్లా అధికారులు కమలాపురం ఐసీడీఎస్ కార్యాలయంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

### ఉపశమనం కలిగిస్తున్న మజ్జిగ చలివేంద్రాలు

**విశాలాంధ్ర- పులివెందుల:** పులివెం దుల పట్టణంలో అటు పాత జూనియర్ కళాశాల సమీపంలో అలా గే వైఎస్సార్ సర్కిల్ పాత బస్టాండు ప్రాం తంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నా యి. వేసవిని దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, కోడి రమణలు ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలను స్ఫూర్తిగా తీసుకుని చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మండు వేసవి అరుదెంచడంతో రోజురోజుకు ఎండతీవ్రతతో పాటు ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగా పెరిగాయి. సాధారణంగా వేసవిలో దప్పిక సహజంగానే కలుగుతుంది. విపరీతమైన ఎండ వేడిమిలకు మార్కెట్‌లో లభించే చల్లని శీతలపానియాలు దప్పిక తీర్చిలేవు. వీటిని సేవించడం వల్ల ఇంకా దాహార్తి ఎక్కువతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సమయంలో బానల్లో నింపిన చల్లని నీరు లేదా మజ్జిగ మాత్రమే దాహార్తిని తీర్చగలవు. వేసవి దాహార్తిని దృష్టిలో ఉంచుకుని జనసమర్ధవంతంగా ఉండే ప్రాంతాలలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షంవ్యక్తమవుతోంది. బహుశా వేసవి ముగిసే వరకు మజ్జిగ చలివేంద్రాలు కొనసాగించే అవకాశం ఉంది. ఏది ఏమైనా మండుటెండలకు అల్లాడిపోయే ప్రజలకు మజ్జిగ చలివేంద్రాలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయని చెప్పడంలో సందేహంలేదు.

### పూలేకు ఘన నివాళి

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఘన నివాళి అర్పించారు. భారతదేశంలో సామాజిక, తత్వవేత్తగా, ఉద్యమ కారుడుగా, సంఘ సేవకుడిగా, పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చివరి శ్వాస కొరకు పోరాడాడు. పురోహిత వర్గ దోపిడీకి, రైతుల బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సాంఘీక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు కాంగ్రెస్ పార్టీ జ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కోట పాటి లక్షుమయ్యా, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, బీసీ రాష్ట్ర కో కన్వీనర్ కొవ్వూరు శ్రీనివాసులు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, జిల్లా కార్యదర్శి గంగాధర్, ఒబులేష్ పాల్గొన్నారు.

### దుస్తులు, చీరలు పంపిణీ

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** భవిత కేంద్రంలో చదువు తున్న చిన్నారులకు మరియు హొమ్ బేస్డ్ పిల్లలకు తల్లుల కు దుస్తులు పంపిణీ సెహత్ మండ్ నిజాముద్దీన్, సంఘమిత్ర ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ అందజేసిన దుస్తులు అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీహెచ్ఎస్ ఉర్దూ హెచ్ఎం ఖాజాపర్వీన్, మరియు షాహీన్. దివ్యాంగ చిన్నారులను ప్రోత్సహిస్తునటువంటి సెహత్ మండ్ ఫౌండేషన్ సేవలు గొప్పవని తెలిపారు. ఈ చిన్నారులకు ఎటువంటి సహాయం అందివ్వటానికి ముందుంటామని తెలిపారు. చిన్నారులు అందరూ కూడా రంజాన్ జరుపుకోవాలని ఆకాక్షించారు. సెహత్ మండ్ ఫౌండర్ నిజాముద్దీన్, సంఘమిత్ర ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ అందజేసిన రంజాన్ సరుకులు, దుస్తులు అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఐఈఆర్‌టీ యశోద మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలు మరువలేనిది అన్నారు. అందరికి రంజాన్ తోఫా అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ ప్రకాశిరెడ్డి, ఎంఐఎస్ అబ్దుల్ ఖాదర్, సీజీవీ సుజాత తల్లితండ్రులు పాల్గొన్నారు.

### వెంకటాపురంలో జగనే మా భవిష్యత్ కార్యక్రమం

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటాపురం సచివాలయం పరిధిలోని 15 వ వార్డ్ ఎర్రగుడిపల్లిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్. హాల్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ చేతుల మీదుగా 15 వ వార్డ్ కౌన్సిలర్ డేనియల్ పురుషోత్తం ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తాను ప్రవేశ పెట్టిన పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల చేత మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నీరాజనాలు అందుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి కృష్ణమూర్తి, వైఎస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, వైసీపీ నాయకులు సూరి,కొంగనపల్లి రవి, మస్తాన్ వల్లి, అంజి, సచివాలయం కన్వీనర్‌లు గృహసారదులు పాల్గొన్నారు.

### హజ్‌హౌస్ వద్ద అమీర్‌బాబు సెల్ఫీ

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమలో ఉండే ముస్లింల పవిత్ర హజ్ యాత్ర కార్యక్రమాలకు అతి సులభంగా చేసుకోవాలని కడపలో 28 కోట్ల రూపాయల వ్యయంతో హజ్ హౌస్ భవనం నిర్మిచడం చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన భవనం అనే ఉద్దేశంతో ఇంత వరకు తగు సిబ్బంది గానీ వాటర్ ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయకుండా పవిత్రమైన హజ్ హౌస్ భవనాన్ని బూత్ బంగ్లా లాగా తయారు చేశారు. ఇప్పుడు ఆ భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. దీనికి బాధ్యులు ఎవరని ఆవేదన్య వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అలాగే ప్రతిపక్షాలు ప్రజా సంఘాలు ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వంకి చలనం లేదు. గుర్తుంచుకో జగన్ మంచి మంచి నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఆ అల్లాహ్ ఆగ్రహాన్ని గురైతే నీ పరిస్థితి అంతే.

### కేఎస్ఆర్ఎంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎమ్ ఇంజనీరింగ్ కళాశా లలో, కళాశాల మాజీ అధిపతి, శాసనమండలి, శాసన సభ్యులు కీర్తిశేషులు కందుల శివానంద రెడ్డి 74 వ జయంతిని పురస్కరించుకొని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అధ్యక్షతన, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ కంటి వైద్యురాలు డాక్టర్ టి.శశిబిందు (గాయత్రి నేత్రాలయం) కడప వారు విచ్చేసి కళాశాల అధ్యాపక సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు, పరిసర ప్రాంత స్థానిక నివాసులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు, చేసి పలు సలహాలను, సందేహాలను నివృత్తి చేసారు. అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇందులో కంటి వైద్య పరీక్షల కోసం సుమారుగా 365 మంది కంటి పరీక్షలు చేయించు కున్నారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరరీ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల రెడ్డి (నాని) ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, వివిధ శాఖల అధిపతులు, ప్రోగ్రాం సమన్వయకర్త జె.సురేష్ బాబు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, స్థానిక నివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### నాలుగోరోజు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

**విశాలాంధ్ర-అట్లూరు :** వైసీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమాన్ని అట్లూరు గ్రామ పంచాయతీ ఉప్పుటూరు దళిత కాలనీలో మండలాధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా వివరించారు. జగన్ స్టిక్కర్లు అతికిస్తూ గత ప్రభుత్వంలో జరిగిన మేలు ఈ ప్రభుత్వంలో జరిగిన మేలు వివరిస్తూ ముందుకు సాగారు. 8296082960 నెంబర్ మిస్డ్ కాల్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఓబుల్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అగ్రహారం నరసారెడ్డి, పొత్తపి నరసింహా, పెంచలయ్య, డీలర్ రాజా, శ్యామాలు, సుబ్బరాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతాంగ సమస్యలపై దశల వారి ఆందోళన

**విశాలాంధ్ర-కడప రూరల్ :** రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పైన దశలవారి పోరాటానికి సిద్ధమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి కొమ్మది ఈశ్వరయ్యలు అన్నారు. బుధవారం స్థానిక హెూచిమిన్ భవన్లో జరిగిన సమా వేశంలో వారు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన వర్షాలకు నష్ట పోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు అని వారు అన్నారు. 2022 ఖరీఫ్ మరియు రబీ లో నష్టపోయిన రైతులకు పంటల బీమా విడుదల చేయాలని వారు కోరారు. పసుపు రైతులకు క్వింటాకు 15000 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించిందని రైతుకు వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతుందని అన్నారు.. విద్యుత్ మోటార్లకు మీటర్లను బిగించాలని ఆలోచనలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. కౌలు రైతులను ఆదుకొని వారికి రైతు భరోసా మరియు పంట రుణాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు మనోహార్ రెడ్డి, జయన్న, బాల చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు వైవి సుదర్శన్ రెడ్డి, మిద్దె మురళి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

### నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించిన కమీషనర్

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** నగరపాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఉదయం విసిట్లో భాగంగా కడప నగర అభివృద్ధిలో 34, 35, 36, 37 డివిజనల్ నందు జరుగు తున్న పనులను ఆ సంబంధిత కార్పొరేటర్లు మరియు నగరపాలక అధికారులతో కలిసి పరిశీలించారు. జి టి ఎస్ వినాయక నగర్ నందు జరుగుతున్న నిర్మాణ పనులలో భాగంగా పనులను వేగవంతం చేయాలని రాంప్ మరియు ఫ్లోరింగ్ పనులను మొదలుపెట్టి త్వరలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని జి టి ఎస్ త్వరలో అందుబాటులోకి వచ్చేలా తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేసీ కెనాల్ వద్ద జరుగుచున్న పార్టీ ఫీట్ రోడ్డు దేవుని కడప రోడ్డు వైపు నుండి ఒక కిలోమీటర్ వరకు వేసినటువంటి మట్టి రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ భూముల నందు నిర్మించిన భవనాల ఎంకరోచ్మెంట్ మార్కింగ్ ప్రక్రియలను చేయవలసిందిగా టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అక్రమ కట్టడాలు మరియు లేవోట్ల లను తొలగించు విధముగా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, వేణుగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

### గాంధీని మరచిన వైసీపీ ప్రభుత్వం

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** గాంధీ జయంతి తేదీ లేని క్యాలెండర్ విడుదల చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వం నకే చెందుతుందని కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు ఉట్టి శ్రీనివాసులు తెలిపా రు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా చిన్న చూపుగా ఉన్నదని వైసీపీ నాయకులు విడుదల చేసిన "మా నమ్మకం నువ్వే జగన్" అనే క్యాలెండర్ ద్వారా స్పష్టమైనది. అక్టోబర్ రెండవ తేదీ అంటే గాంధీ జయంతి అని ప్రతి ఒక్కరికి తెలిసిందే. కానీ ఈ వైసీపీ నాయకులకు మాత్రం అక్టోబర్ 2 అంటే గాంధీజయంతి గుర్తు రాదు. సంక్రాంతి పండుగ అని గుర్తుకొస్తుంది. ప్రజలకు సరైన సమాచారం కూడా ఇవ్వలేని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏమి చేస్తుందని విమర్శిస్తూ ఈ క్యాలెండర్ను ఉపసంహరించుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరుచున్నాము. భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూడాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సమావేశంలో బిజెపి పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు పల్లంశెట్టి పండరి, జిల్లా కార్యదర్శి రమణాచారి, మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం, మండల కార్యదర్శి డి.చెన్నకేశవులు, మైనార్టీ నాయకులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు ధన్యవాదాలు

**విశాలాంధ్ర - కమలాపురం :** కడప పార్లమెంటు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి వై. నరసింహ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. అయితే మృతుడు నరసింహులు సతీమణి రాజేశ్వరి ని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా బుదవారం ఫోన్ లో పరామర్శించడం నరసింహ కుటుంబానికి కొంత ఉపశమనమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు స్థానిక నివాసంలో బుదవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు.నరసింహ మృతితో అతని కుటుంబం కోలుకోలేని స్థితి లోకి వెళ్లిందన్నారు ఎంతో అన్యోన్యంగా ప్రేమ వివాహం చేసుకుని జీవిస్తున్న నరసింహ విది ఆడిన వింత నాటకం లో బలి కావడం, వారి కుటుంబానికి ఎంత లోటో, తెలుగు దేశం పార్టీ కి అంతే తీరని లోటన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నరసింహ సతీమణి రాజేశ్వరి తో మాట్లాడడం తెలుగు దేశం పార్టీ కార్యకర్తల్లో ధైర్యాన్ని ఇస్తుందన్నారు. పార్టీ కొసం పనిచేస్తున్న వారిని గుర్తించి పరామర్శించడం తో చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

### మదిరెడ్డిపల్లెలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు మైదుకూరు నియోజికవర్గ ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ నాయకత్వంలో బ్రహ్మంగారి మఠం మండలంలోని మద్దిరెడ్డిపల్లె నందు యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యావసర ధరలు, ఇంటి పన్ను, చెత్త పన్నులు పెంచి ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. జగన్ పాలనలో ప్రజలకు ఏ ఒక్క సంక్షేమం అందలేదన్నారు. తెలుగుదేశం హయాంలో పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో సీమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించడం జరిగిందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు, పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ రాబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని ప్రజలకు తెలిపారు.

# విశాలాంధ్ర

# అన్నమయ్య జిల్లా

రాజంపేట వైసీపీలో అసమ్మతి సెగలు

## మూకుమ్మడి రాజీనామాకు యత్నించిన కార్యకర్తలు

### అడ్డుకున్న గాలివీటి మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి వైఖరికి నిరసనగా బుధవారం వైసిపి కార్యకర్తలు పార్టీకి మూకుమ్మడి రాజీనామాకు సిద్ధపడ్డారు. పల్లె రఘు యాదవ్ ఆధ్వర్యంలో నారపురెడ్డిపల్లి లోని పాఠశాలలో అసమ్మతి కార్యకర్తలతో సభ ఏర్పాటు చేసి పార్టీ నుంచి రాజీనామాకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేత గాలివీటి మోహన్ రెడ్డి హుటాహుటిన సభా ప్రాంగణానికి చేరుకుని అసమ్మతి నేతలను బుజ్జగించి రాజీనామాలను ఉపసంహరింపజేశారు. అసమ్మతి కార్యకర్తల సమస్యలను రాజ్యసభ సభ్యులు మిథున్ రెడ్డి సహాయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చి వారిని బుజ్జగించడంతో సమస్య సర్దుమణిగింది. అనంతరం మదన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అసమ్మతి కార్యకర్తల సమస్యలు పరిష్కరించి వారిని ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని, స్థానిక నాయకుడి పైన అసంతృప్తితో పార్టీని దూరం చేసుకోకూడదని., పార్టీ కోసం పనిచేసే వారికి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. ఇదిలా ఉండగా.. నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు మధ్యన జరుగుతున్న కోల్డ్ వార్ రోజురోజుకు తీవ్రమవు తుండడంతో నియోజకవర్గంలో పార్టీ ఉనికికే చేటు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆది నుంచి ఇద్దరు నేతల అనుచరులు పరస్పరం కాళ్లు దువ్వుతూ అవకాశం దక్కినప్పుడల్లా ప్రత్యర్థి నాయకుడి పై బురద జల్లుతూ తమ ఆధిపత్యం చూపేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఒకరి మీద ఒకరు భూ ఆక్రమణల ఆరోపణలు గతంలో నియోజకవర్గంలో హాట్ టాపిక్ అయ్యింది. మంగళవారం మేడా మల్లికార్జున్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టర్లు, నేడు వైసీపీ కార్యకర్తల మూకుమ్మడి రాజీనామాల వ్యవహారం నియోజకవర్గంలో పెద్ద చర్చనీయాంశమైంది.

## మాజీ సిఎంను కలిసిన గడ్డం చంగల్‌రాజు బృందం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన తరువాత మొట్టమొదటిసారి ఢిల్లీ నుంచి విజయవాడకు వచ్చిన శుభ సందర్భంగా రైల్వేకోడూరు నుంచి నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం చంగల్ రాజు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సీనియర్ నాయకులు విటి చంగల్ రెడ్డి, వాచ్చర్ల సుబ్బారావు, చలపతి, బత్తల సుబ్రమణ్యం, ఆయపాటి గౌరీ కుమార్, ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు పెద్ద ఎత్తున విజయవాడ బిజెపి పార్టీ కార్యాలయానికి వెళ్లి కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకుపోయారు.

## బీసీ హక్కులను కాపాడుకుందాం

### బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్

విశాలాంధ్ర-పీలేరు :బీసీ హక్కులను కాపాడుకుందామని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్ అన్నారు- మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పీలేరు పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ రాజంపేట యూత్ కన్వీనర్ స్పోర్ట్స్ మల్లిలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో అంటరానితనాన్ని రూపుమాపి కరుడుగట్టిన బ్రాహ్మణ మనువాదానికి వ్యతిరేకంగా పోరాడి పితృస్వామ్య వ్యవస్థకి బానిసలుగా బతుకుతున్న ఆడ బిడ్డల జీవితాలను తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో జ్ఞానమార్గంలో నడిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వసంతాల రాజా, బీసీ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శివయోగి సుధారాణి, ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్ మనీ, బీసీ హక్కుల పోరాట సమితి కేవీ పల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదు

### జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రామదాసు చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లి రురల్ : ప్రజా సమస్యలపై పాలక ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని జనసేన రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి పేర్కొన్నారు. మదనపల్లె మండలం, కోళ్లబైలు పంచాయతీ బృందావన కాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో ఆపార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ పాలక నేతలు పట్టణ శివారు ప్రాంతాల్లో పర్యటించిన ధాఖలాలు లేవన్నారు. దీంతో ప్రజలకు ఎక్కడ చూసినా కష్టాలు తప్పడం లేదన్నారు. కాలనీలలో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని తప్పుపట్టారు. కనీస అవసరాలు అయినా నీరు, నీడ, రోడ్లు, డ్రైన్లు వీధిలైట్లు కూడా ప్రజలు నోచుకోలేని దుస్థితిలో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గంగారపు రామదాస్ చౌదరి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజారెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్, అడపా సురేంద్ర, జగదీష్, తోట కల్యాణ్, లక్ష్మీపతి, అర్జున, రెడ్డెప్ప, స్వాతి, రెడ్డెమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

## భూ కబ్జాకి పాల్పడ్డ మహిళ

### మహిళతో పాటు మరో ఆరుగురిపై చీటింగ్ కేసు-పులివెందుల సబ్ రిజిస్టర్ పైనకూడా కేసు

విశాలాంధ్ర-మదనపల్లి: కన్నేసి కబ్జాకు పాల్పడ్డ మహిళతో పాటు పులివెందుల సబ్ రిజిస్టర్, స్థానికంగా ఉన్న మరో నలుగురిపై మదనపల్లి టూ టౌన్ పోలీసులు కోర్టు ఉత్తర్వుల మేరకు వివిధ సెక్షన్ల కింద చీటింగ్ కేసు నమోదు చేశారు. ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు స్థానిక మార్పురి అబ్బాయ్య గారి వీధిలో కాపురం ఉంటున్న మార్పురి వెంకటేశులుకు వారసత్వంగా వచ్చిన భూమి మదనపల్లి నీరుగట్టువారిపల్లెలోని టమేటా మార్కెట్ యార్డు పక్కన ఉన్న సర్వేనెంబర్ 36లో ఉంది. ఆ భూమిపై కన్నేసిన కట్టా సులోచన వెంకటేశులు వద్ద కొన్నట్లు నకిలీ జిపి అగ్రిమెంట్ సృష్టించి ఆ తర్వాత భూమిని పులివెందుల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆమె అనుచరులు ములకలచెరువు గోవిందు, సబ్ రిజిస్టర్, గుండిగళ్ళ మోహన్, డి.భాస్కర్, ఓ వ్యక్తి మోహన్ లతో కలిసి రిజిస్టర్ చేయించి కబ్జాకు పాల్పడింది. అనంతరం పలుసార్లు ఇరు వర్గాలు ఘర్షణలు పడిన సందర్భాలు ఉన్నాయి. కబ్జా స్థలంలో ఏకంగా గృహ నిర్మాణాలు చేపట్టిన ఆమెపై భూ యజమాని అయిన బాధితుడు మార్పురి వెంకటేష్ కోర్టులో కేసు వేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు భూ కబ్జాకు పాల్పడ్డ నీరుగట్టుపల్లిలోని కట్టా సులోచనతో పాటు ఆమెకు సహకరించిన పులివెందుల సబ్ రిజిస్టర్, సులోచన అన్నతురులు మరో నలుగురు పైన 109,120బ్,167,416,420, 465,468, వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను అందరినీ త్వరలోనే అరెస్టు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## నువ్వే మా నమ్మకం జగన్

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి స్థానిక మండలంలోని పత్తేగడ గ్రామపంచాయతీ నగిరిపల్లి నందు మరియు కొటాల, కుక్కలొడ్డు గ్రామాలలో పీలేరు నియోజకవర్గ పరిశీలకులు డీసీఎంఎస్ చైర్మన్ సహదేవ రెడ్డి, మాజీ మార్క్ పేడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు చేరుతున్నటువంటి పనితీరుపై ఆరా తీశారు. పథకాలు లబ్ధి పొందినటువంటి అభ్యర్థులను అడిగి వారు సంతృప్తి పడే విధంగా పథకాలు ఉన్నాయని వారి దగ్గర తెలుసుకొని ఇంటింటికి నువ్వే మా నమ్మకం అనే స్టిక్కర్లు అతికించడం జరిగింది. ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో పథకాలు లబ్ధి చేకూరాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. రాబోవు ఎన్నికలలో మళ్లీ జగనే కావాలనే నినాదంతో ప్రజలు ఉన్నారని ఎటువంటి అవినీతి తావు లేకుండా మధ్యవర్తుల సంబంధం లేకుండా పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో చేరడం చాలా అనుదాయకమని ప్రజలు వ్యక్తం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ముస్లిం యువ నాయకులు వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, నాయకులు వెంకటపతి, ప్రతాప్, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళా సాధికారతే లక్ష్యం:కలెక్టర్

- ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగేలా సహకరిస్తున్న ప్రభుత్వం - వైయస్సార్ ఈబీసీ నేస్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మహిళా సాధికారతే లక్ష్యంగా వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందిస్తోందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి "వైయస్సార్ ఈబీసీ నేస్తం" పథకం కింద 45-60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అర్హులైన అగ్రవర్ణాలకు చెందిన అక్క చెల్లెమ్మలకు రెండవ విడత ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకం ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి జమ చేసే వర్చువల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, మహిళలు హాజరై వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన పేద మహిళలకు వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుకున్న మహిళలు సొంత వ్యాపారాలు లేదా జీవనోపాధి మార్గాలను ఎంచుకొని వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా. ఎదగాలన్నారు.ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగపరచు కోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, మార్కెట్ కమిటీ చైర్మన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి తది తరులు వైయస్సార్ ఈబీసీ నేస్తం రెండవ విడత లబ్ది రూ.37.06కోట్ల మెగా చెక్కును అర్హులైన మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రుణం తీర్చుకోండి:కొరముట్ల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రతి కుటుంబం వైసిపి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక లబ్ది పొందారని వారంతా జగన్ కు అండగా నిలబడి వచ్చే ఎన్నికలలో తమ ఓటుతో ముఖ్యమంత్రి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కోరారు.బుధవారం అనంతరాజుపేట-2 గ్రామపంచాయతీ పరిధిలోని ఫారం ఎస్టి కాలనీ, రామయ్య పాలెం ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బుక్లెట్ అందజేసి వారిలో పార్టీ పై చైతన్యం తీసుకువచ్చారు. అన్న మయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ద్వజారెడ్డి, తాహశీల్దారు బి రామమోహన్, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, పిఆర్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎఇ ఎస్ఎం భాష, ఆర్డబ్ల్యుఎస్ ఏఇ కెవి రమేష్, హౌసింగ్ ఎఇ మురళీకృష్ణ,ఆర్ఐ రాజశేఖర్,ఆర్ ఆర్ పురం సర్పంచ్ ఆర్వీ రమణ, అనంతరాజుపేట సర్పంచ్ పెంచలమ్మ, ఎంపిటిసి లు బండారు మల్లికార్జున, పందేటి జనార్ధన్ రాజు, గిరిజన సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య,సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారధులు, వెలుగు ఎపిఎం రవికుమార్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-చిట్వేలి : ప్రజాసమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయడమే జగనన్నే మా భవిష్యత్తుమా నమ్మకము నువ్వే జగనన్న అనే కార్యక్రమం భాగంగా రాచపల్లి నగిరిపాడు సచివాలయానికి సంబంధించిన అన్ని గ్రామాలలో నమ్మకమే నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు గృహసారథులు వాలంటర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ -సీపీఎం ప్రచారభేరిని జయప్రదం చేయండి

- సీపీఐ -సీపీఎం నాయకులు పిలుపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని,ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపాలని దేశాన్ని కాపాడుకుందాంమని ఏప్రిల్ 14 నుంచి 30 వరకు సీపీఐ -సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరి ని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య,సీపీఎం జిల్లా కార్యవర్గ శ్రీనివాసులు,సీపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు కోరారు. ఆ మేరకు బుధవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ -సీపీఎం నాయకులు ప్రచారభేరి గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, విశ్వనాథ్ నాయక్, జ్యోతి చిన్నయ్య, కోటేశ్వరరావు, శివరామకృష్ణ దేవరా, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని యంపిటిసి, జే సీ యస్ మండల ఇన్చార్జ్ లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్ శంకర్ రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ మల్ రెడ్డి,లు పేర్కొన్నారు.బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలం లోని బి.యర్రగుడి గ్రామ పంచాయతీ లో ని నల్లగుట్టపల్లె, మాలపల్లె,లో జగనన్నే మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడప వద్దకు వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరాతీసారు. అలాగే గత టిడిపి ప్రభుత్వ పాలన గురించి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలన పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి రెడ్డి గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, శివమల్లప్ప నాయుడు, ఆదినారాయణ, సురేందర్, శ్రీనివాసులు, గృహ సారధులు దొర బాబు, వాలంటీర్లు రెడ్డెమ్మ, శిరీష పాల్గొన్నారు.

## విద్యపై ఆసక్తి పెంపొందించాలి

### మాజీ జెడ్పిటిసి జయమ్మ మాజీ ఎంపీపీ అజంతమ్మ

విశాలాంధ్ర -సుండుపల్లె : చిన్నతనం నుండి విద్యపై విద్యార్థిని విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని మాజీ జడ్పిటిసి జయమ్మ, ఎంపీపీ అజంతమ్మ పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని ది హరిజన్ స్కూల్లో స్కూల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆది సింగిల్ విండో ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, విశ్రాంత అధ్యాపకుడు, ప్రిన్సిపాల్ సుబ్బరాజు, ఎన్టీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు రెడ్డి శేఖర్ రెడ్డి, వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయకుండా ఆదుకోవాలని కేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రియాజ్ బేగ్ పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిశ్చయ పోషణ ఆహార కార్యక్రమంలో భాగంగా బుధవారం క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా క్షయ వ్యాధి గ్రస్తులు ఉంటే వారికి నెలసరి సరిపోవు పోషకాహార పదార్థాలను అలాగే ఉచితంగా మందులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఫీ ఫుల్ కాల్ ఎం పి హెచ్ ఈ ఓ దేవదానం క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి స్టాఫ్ నర్స్ సుజాత సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారమే బాలిక చావుకు కారణమా? లేక లైంగిక వేధింపులా?

బాలిక ప్రాణం ఖరీదు లక్ష రూపాయలేనా? -మైనర్ బాలిక మేజర్ ఎలా అయ్యింది? -పరారైన యువకుల జాడ ఎక్కడ?
జిల్లా ఎస్పి చొరవతో సమగ్ర విచారణ జరిపించాలంటున్న మండల ప్రజలు

విశాలాంధ్ర-సందలూరు :: ఇటీవల మండలంలో నూతనంగా నిర్మిస్తున్న భవనం నుండి కింద పడి చనిపోయిన బాలిక సుగాలి పద్మా భాయి (15) ఘటన మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. మైనర్ బాలికను కూలి పనులకు పంపించడం తాము చేసుకున్న పాపమా అని తల్లిదండ్రులు బోరున విలపిస్తుండగా, పచ్చలాని వయసులో బడికి వెళ్ళి సహ విద్యార్థులతో ఆడుకుంటూ గడపవలసిన కన్న కూతురు శవమై కనబడడంతో గుండె బద్దలైనట్లు కన్నీరుమున్నీరవుతున్నారు. పొట్ట చేత పట్టుకొని కర్నూలు జిల్లా నుండి రాజంపేటకు వచ్చిన వలస కూలీ కార్మికుల గాథ ఇపుడు మండలంలో విషాద ఛాయలు మిగిల్చాయి. భవనానికి ఎటువంటి అనుమతులు లేకున్నా దర్జాగా భవనం నిర్మాణం చేపడుతున్న యజమానులు, మైనర్ బాలికను మేజర్ బాలికగా మార్చిన పోలీసులు, మైనర్ బాలికతో కూలి పనులలో చాకిరి చేయించిన మేస్త్రి, నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణాలకు అనుమతులిచ్చిన పంచాయితీ అధికారులందరూ తమకు ఏమి సంబంధం లేనట్లు తాము వుంటుంటే, బతుకు తెరువు కోసం వచ్చి కన్న కూతురుని పోగొట్టుకొని గుండె నిండా బాధతో తిరిగి సొంత వూరికి వెళ్ళిన తల్లిదండ్రులను చూసి మండల ప్రజలు నిట్టూర్చ పోతున్నారు. స్థానికుల సమచారం ప్రకారం భవనం నందు సంఘటన జరిగిన గత వారం రోజుల నుండి ఎటువంటి పనులు జరగలేదని, బాలికతో పాటు ముగ్గురు యువకులు, మరో మహిళా కార్మికురాలు భవనంపైన వున్నారని, ముగ్గురు యువకులలో ఒకరు బాలికతో ప్రేమ వ్యవహారం నడుపుతుండగా, యువకుడు ఆమెతో పెళ్లికి నిరాకరించడంతో బాలిక ఆత్మహత్య చేసుకుందని కొందరు వాపోగా, భవన మేస్త్రి బాలికతో లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఎవరికి చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకుందని మరి కొందరు వాపోతున్నారు. బాలిక ఆధార్ కార్డు ప్రకారం వయస్సు 15 సంవత్సరాలు వుండగా, తమ విచారణలో బాలిక వయస్సు 18 సంవత్సరాలని, ఆధార్ కార్డులో తప్పుగా నమోదయిందని, అల్పాహారం తిన్న తరువాత చేతులు కడుక్కొనేందుకు భవనం ముందరకు రాగా కళ్ళు తిరిగి పడిపోవడం జరిగిందని పోలీసులు చెప్పడంతో, సంఘటనా స్థలంలో భవనం పైన గాని, కింద గాని అల్పాహారం తిన్న ఆనవాలు కాని, చేతులు కడుకున్నట్లు నీటి ఆనవాలు గాని కనపడక పోవడంతో స్థానికులు బాలిక మరణంపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. భవనం పైన ఎటువంటి నిర్మాణాలు జరగకపోతే బాలికతో పాటు ముగ్గురు యువకులు, మరో మహిళా కార్మికురాలు ఏమి చేస్తున్నారని, బాలిక ఆధార్ కార్డు నందు వయస్సు 15 సంవత్సరాలు వుండగా ఆధార్ నందు తప్పుడుగా నమోదయిందని, బాలికకు 18 సంవత్సరాలు అని పోలీసులు ఏ విధంగా నిర్దారించి మైనర్ బాలికను మేజర్ బాలికగా చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటన జరిగిన కొద్ది సేపటికే ముగ్గురు యువకులలో ఇద్దరు మాయమయ్యారని, బాలిక మృతదేహం పోస్టుమార్టం తరువాత మృతురాలి తల్లిదండ్రులను, బంధువులను బెదిరించి లక్ష రూపాయల సొమ్ముతో తమ సొంత ప్రాంతానికి తరలించి చేతులు దులుపుకున్నారని, మాయమైన ఇద్దరు యువకులు ఏమైయ్యారనే అనుమానాలు మండల ప్రజలలో పుకారులు షికారులు చేస్తున్నాయి. ఇంతకీ బాలిక మరణం ప్రేమ వ్యవహారమా లేక లైంగిక వేధింపులా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఏది ఏమైనప్పటికి బాలిక మరణంపై పలు అనుమానాలు మండల ప్రజలు రేకిత్తిస్తుండగా మండలంలో ఎస్ఐ లేనందున ఈ కేసును సుమోటోగా పరిగణించి జిల్లా ఎస్పి సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటనతో భవన యజమానుల నుండి మేస్త్రి, పోలీసులు, పంచాయితీ అధికారులు తలా పాపం తలా పిడెకెడు అన్న చందంగా మారిందని, మహిళా హక్కు సంఘాలు కూడా దీనిపై పోరాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇదిలానే కనుమరుగైతే మరెన్నో ప్రాణాలు పోయినా ఆశ్చర్యపోనవసరం లేదని మండల ప్రజలు భావిస్తున్నారు.

## ప్రజలకు అందుబాటులో గల్లా హాస్పిటల్స్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు లో గల్లా హాస్పిటల్స్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఏర్పాటు కావడం ప్రజల అదృష్టం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు, రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చంగల్ రాయుడు కొనియాడారు. గల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన గల్లా హాస్పిటల్స్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసీజీ, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, సిటీ స్కాన్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు టౌన్‌లో మొట్టమొదటిగా ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయడం పట్ల గల్లా కుటుంబ సభ్యులను అభినందించారు. అత్యవసర పరిస్థితులలో దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే కార్పొరేట్ వైద్యం అందించడం అభినందనీయం అన్నారు. డాక్టర్ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ 24 గంటలు ప్రముఖ డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తారన్నారు. పెద్దపెద్ద పట్టణాలలో లభించే వైద్యం ఇక్కడే లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గళ్ళ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కు, కస్తూరి విశ్వనాథనాయుడు కు, బత్యాల చంగల్ రాయులు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గల్లా హాస్పిటల్స్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీలు కతీతంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### గ్రామ వార్డ్ సచివాలయ జిల్లా అధికారి

విశాలాంధ్ర- రామాపురం : సచివాల యాలకు వచ్చే ప్రజల సమస్య లను పరిష్కరిం చాలని సచివాలయ ఉద్యోగులకు గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారి మనో రాజు అన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ వేసి ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ ప్రజల నుంచి సమస్య లేకుండా చూడాలన్నారు. పంచాయతీ సెక్రెటరీ సెలవు వెళ్లాలంటే డిజిటల్ అసిస్టెంట్ కు తెలియజేయాలన్నారు. ఏ ఒక్కరు క్రమం తప్పితే వారిపై చర్య తప్పన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హైదర్ వల్లి. ఈవోపీఆర్డి ఉషారాణి. ఏవో శివశంకర్. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టర్ల వివాదంలో ముగ్గురిపై బైండోవర్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డికి వ్యతిరేకంగా మంగళవారం రాజంపేట పట్టణంలో వెలసిన పోస్టర్ల వివాదంలో పట్టణ పోలీసులు ముగ్గురిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. పదవ వార్డు కౌన్సిలర్ సూరి, వర్ధిబోయిన బాబు, బిల్లా నరేష్ లపై బైండోవర్ నమోదు కాగా సినిమా పోస్టర్లు అంటించే మన్నూరుకు చెందిన పోలీచర్ల కుమార్ అనే యువకుడిని మంగళవారం రాత్రే అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించినట్లు సమాచారం. మా నమ్మకం నువ్వే జగనన్న.. కానీ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మీ మీద మాకు నమ్మకం లేదు., ఇట్లు మోసపోయిన వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు అని సంబోధిస్తూ మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గోడలకు పోస్టర్లు అంటించిన విషయం విధితమే. చిలికి చిలికి గాలి వానలా ఈ వివాదం ఎటువైపు దారితీస్తుందో వేచి చూడాలి.

## సంక్షేమం అభివృద్దే ధ్యేయం

విశాలాంధ్ర- రామ సముద్రం: సంక్షేమము అభివృద్ధి వైకాప ప్రభుత్వం ధ్యేయమని రామసముద్రం ఎంపీపీ డాక్టర్ బి.ఎం కుసుమకుమారి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు బుధవారం మండలంలోని కేసి పల్లి పంచాయతీ గుంత ఎంబడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు 10 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డుకు రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డినిధులు ఇచ్చినట్లు తెలిపారు మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష సహకారంతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ము అభివృద్ధి రెండు కళ్ళు లాగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని కొనియాడారు గ్రామంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన పథకాల గురించి తెలిపారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి పార్టీకి అండగా నిలవాలని కోరారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాధర్ నాయుడు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి నందకుమార్ రెడ్డి శివ గంగిరెడ్డి పాల్గొన్నారు

## పీలేరు ఎంజేఆర్ కళాశాలలో జబర్దస్త్ టీం

విశాలాంధ్ర-పీలేరు: బుధవారం స్థానిక ఎం.జె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుల్లితెర జబర్దస్త్ టీం సందడి చేసింది. బుధవారం కళాశాలలో జరిగినజనిత్ -2కే 24, జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం ఈవెంట్లో భాగంగా జబర్దస్త్ టీం పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను నవ్వుల్లో ముంచెత్తింది. జబర్దస్త్ టీం ఆటో రాంప్రసాద్, ఇమ్మానుయేల్, లేడీ గెటప్ తన్మయి, బాబు తదితరులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను తమ మాటల గారడితో ఉత్సాహపరిచారు. కార్యక్రమం మధ్యలో కళాశాల సహకారంతో తిరుపతి కొర్లకుంటకు చెందిన కళ్యాణ్ డైరెక్షన్ లో తీసిన ఇండిపెండెంట్ షార్ట్ ఫిల్మ్ "నీతో నా పరిచయం" పోస్టర్ ను జబర్దస్త్ టీం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఆర్ కళాశాల చైర్మన్ అవినాష్ రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ద్వారకనాథరెడ్డి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోఇఫ్తార్ విందులో పాల్గొన్న గాజుల

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: మంగళగిరి నందుగల సికె ఫంక్షన్ హాల్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇఫ్తార్ కార్యక్రమంలో స్వయాన ఆయనే వడ్డిస్తూ ముస్లింలకు అందరికీ ఎంతో ఆప్యాయతో పలకరిస్తూ ఉండడం బట్టి చూస్తే ముస్లింలపై ఆయనకు ఎంత ప్రేమ ఉన్నదన్న విషయం స్పష్టమవుతుందన్నారు. రంజాన్ మాసం అంటే క్రమశిక్షణ సేవ మరియు ఖురాన్ ఆవిర్భవించిన నెలకు గుర్తుగా రంజాన్ పండగ చేసుకుంటున్నారు. ముస్లింలకు చంద్రన్న కానుకలు ఇచ్చిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు గారు అన్నారు ఉమ్మడి రాష్ట్రం సమయంలో ముఖ్యమంత్రిగా మతసామరస్యాన్ని కాపాడిన ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు.

## అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య

**విశాలాంధ్ర- మదనపల్లి :** మదనపల్లిలో ఓ చేనేత కార్మికుడు అప్పుల బాధ తాళ లేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బుధవారం నీరుగట్టు వారిపల్లిలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి సీఐ మురళీకృష్ణ ఏఎస్ఐ రమణ కథనం మేరకు వివరాలు.. కలకడ మండలం నడిమిచెర్ల వడ్డిపల్లికి చెందిన లేట్ వెంకటరమణ రెడ్డమ్మ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు 31 పదేళ్ల క్రితం నీరుగొట్టువారిపల్లికి మగ్గాలు నేసి జీవనం సాగించేందుకు వచ్చాడు. స్థానికంగా పలువురు దగ్గర మగ్గాలు నేస్తూ సుమారు మూడు నుంచి వరకు అప్పులు చేశాడు.. వాటిని తీర్చడం తలక మించిన భారం కావడం, రుణదాతల ఒత్తిళ్లు అధికమై తన బైక్ను కూడా రుణదాతకు తాకట్టు పెట్టేసాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడు ప్రసాద్ కు తెలుసని మిలటరీలో ఉన్న తన అన్న రవీంద్ర కు బండి వివరాలు తెలియజేయాలని సూసైడ్ నోట్లో ఐ లవ్ యు మా జాగ్రత్త అంటూ., తన చావుకు రుణదాతలు ఒత్తిల్లె కారణమని లెటర్ రాసి రెండు రోజుల క్రితం తను ఉంటున్న అద్దె ఇంట్లోనే కమ్మికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. బిడ్డ మరణ వార్త తెలియగానే తల్లి రెడ్డమ్మ, ఆమె బంధువులు నీరు గుట్టపల్లికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.. కొత్త దేహాన్ని పరిశీలించిన టూ టౌన్ ఏఎస్ఐ రమణ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## గర్భిణీలకు ఆరోగ్యపరీక్షలు: డాక్టర్ రమేష్ రెడ్డి

**విశాలాంధ్ర-పీలేరు:** గర్భస్థ దశలో స్త్రీలు అదనంగా ప్రత్యేక ఆరోగ్య పరీక్షల తో పాటు అధిక జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ రమేష్ రెడ్డి తెలియజేశారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తలుపుల ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి గూడరేవుపల్లి "ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్" కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు,నిర్వహించి సురక్షిత మాతృత్వం కై పలు సూచన, సలహాలిచ్చారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలైన రక్తపోటు, మధుమేహము రక్తహీనత,మొదలగు వ్యాధి నిర్ధారణ పరరీక్షలు నిర్వహించి తదుపరి సూచనసలహాలు,ఒక నెలకు సరిపడు మందులు ఇచ్చి,గర్భం రెండవ త్రైమాసికములో ఒక ఐరన్ ఫోలిక్ యాసిడ్ మరియు కాల్షియమ్ మాత్ర తప్పనిసరి తీసుకోవాలని, ఆకుకూరలు,కాయగూరలు,పండ్లు పాలు,గ్రుడ్లు,మొలకెత్తిన గింజలు, పప్పుదినుసులు,మాంసం తీసుకోవాలని,ఏదైనా అనారోగ్యం,నీరసం,రక్తహీనత, అధిక రక్తపోటు, రక్తస్రావం, ప్రసవసమయంలో ప్రమాదసూచికలుగా భావించాలని,కావున వీటి నివారణకై తరచూ నిర్దేశించిన సమయానికి ఆరోగ్య పరీక్షలు వైద్యులతో ఉచితంగా చేయించు కోవాలని, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ కొండయ్య పీహెచ్ఎన్ వెంకటసుబ్బమ్మ ఏఎన్ఎం ఫామున్నిసా,వెంకటరత్నం, సిహెచ్ఓ లావణ్య, నాగసుధ, ఆశా,అంగన్వాడీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ

- ప్రభుత్వ అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- డియంహెచ్ డాక్టర్.కొండయ్య

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**రాయచోటి మండల పరిధిలోని మాధవరం -2 సచివాలయం పరిధిలో ఉన్న తమటంవారిపల్లె నందు నిర్వహించుచున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగే మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న సార్వత్రిక వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమాన్ని కూడా పరిశీలించి సిబ్బంది రికార్డు చూసి తగు సూచనలు సలహాలు తెలిపారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గర్భవతుకు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వం హాస్పటల్ నందే కాన్పుకు రావాలని తెలిపారు.బిపి, షుగర్ తదితర జబ్బులకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ప్రభుత్వం ఉచితంగా ఇస్తారని తెలిపారు.ఆయన వైద్య ఆరోగ్య సిబ్బందికి ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమనిబంధనలు అనుసరించి సేవలు అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ దివ్యవాణి,యంపిహెచ్ఇఒ యం.వేణుగోపాల్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు డి.వెంకటేశ్వరరెడ్డి, జి.రమణమ్మ, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రప్పరెడ్డి విశ్వనాథరెడ్డి,యం.యల్.హెచ్.పి లు కె.శిరోమణి, యస్. సహనాజ్, సచివాలయం ఏయన్ యం లు ఆర్.జయసుధ, యస్.గీతాంజలీ, ఆశాకార్యలు టి.రెడ్డిరాణి,బి.గంగదేవి, గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

## 14న జాబ్ మేళా

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** మండల కేంద్రంలోని శ్రీసాయి డిగ్రీ అండ్ పిజి కళాశాల లో ఈ నెల 14 ఏప్రిల్ 2023 న శుక్రవారం రోజున బైజూస్ సంస్థ నందు ఉద్యోగాల కోర్కై మెజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని ఆ సంస్థ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్ మెంట్ ఆఫీసర్ పి.వెంకటప్రసాద్ మరియు శ్రీ సాయిడిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య పాత్రికేయులకు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని కోరారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు:ఎస్ టీ యు

**విశాలాంధ్ర-పీలేరు :** సనాతన ధర్మం పాటిస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని ఎస్ టీ యు సభ్యులు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు, సుధాకర్ లు అన్నారు. పీలేరు జండా మాను ఉర్దూ స్కూల్ వద్ద ఎస్ టీ యు టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మాసం ముస్లిం సోదరులకు పవిత్రమైనదని తెలిపారు, సనాతన ధర్మం పాటిస్తూ ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ టీ యు సభ్యులు వేణుగోపాల్ రెడ్డి,శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మైనారిటీ నాయకుడు సల్లాఉద్దీన్‌ని పరామర్శించిన సుగవాసి ప్రసాద్ బాబు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**స్కూటర్ ప్రమాదంలో మాజీ కొప్షన్ మెంబర్, సీనియర్ మైనారిటీ నాయకుడు సల్లాఉద్దీన్ గాయపడి చికిత్స పొంది ఇంటిదగ్గర ఉన్న విషయం తెలుసుకున్న మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద విషయాలు అడిగి తెలుసుకుని ఆరోగ్యం బాగా చూసుకోవాలని దైర్యం చెప్పి పరామర్శించారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ రషీద్, మయానా ఇర్షాద్, లారీ బాషా, హెూటల్ ఫరూక్, బడిశెట్టి రవి, వాకా వాసు, తదితరులు పరామర్శించారు.

## జిల్లా జ్ఞాపకాలను జీవితాంతం గుర్తించుకుంటా: ఎస్పీ

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**అన్నమయ్య జిల్లా ఎస్పీ గా పని చేసిన అనుభవం, జిల్లా ప్రజలు చూపిన అభిమానం, విధి నిర్వహణలో జిల్లా పోలీసు యంత్రాంగం అందించిన సహకారాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటానని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. బదిలిపై వెలుతున్న ఎస్పి అన్నమయ్య జిల్లా రాయచోటి లోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ పలకరింపు సమావేశంలో హర్షవర్ధన్ రాజు మాట్లాడారు. అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఏడాది పాటు విధినిర్వహణలో తనకు సహకరించిన ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరితో కలిసి పనిచేయడం నాకు సంతోషాన్నిచ్చిందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది, ఎంతో సహకరించారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, బందోబస్తు సమయంలో అందరూ బాగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. ప్రజాసేవ చేయడం, ప్రజలకు దగ్గరగా ఉండేది ఒక పోలీసు ఉద్యోగం మాత్రమే అన్నారు. మునుముందు కూడా అభాగ్యులకు చేయూత నివ్వాలన్న ఎస్పీ కోరారు. పోలీసు అధికారులు, సిబ్బంది తనతో కలిసి సంవర్ధవంతంగా నిర్వహించిన విధంగానే ఇకపై కూడా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమే అన్నారు. ఎక్కడ విధులు నిర్వర్తించినా, విధి నిర్వహణలో నైపుణ్యం చూపాలని, క్రమశిక్షణ గల పోలీసు శాఖలో ఉన్నామన్న విషయాన్ని మరువకూడదని తెలియజేశారు. నూతన జిల్లా ఏర్పడ్డాక సివిల్ పోలీసు అధికారులు సిబ్బంది సహకారం, రిజర్వ్ పోలీసు అధికారులు, సిబ్బంది మమకారం, హెూంగార్డ్స్ సేవలతో, పోలీసు పరేడ్ మైదానాన్ని , వేదికను, అందంగా తీర్చి దిద్దుకోవడం జరిగిందని ఎస్పి వివరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఎస్పీకి కూడా ఇదే సహకారాన్ని అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విఠల్ రావు పాల్గొన్నారు.

## రక్తం కొరత లేని సమాజం కోసం కృషి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాయచోటిలో వేసవి కాలము సందర్భంగా రక్తము కొరత లేని సమాజము నిర్మించాలి అని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పేర్కొన్నారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలని కి చెందిన రేష్మ అనే స్త్రీ కి రక్తము అవసరం కాగా డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా ఫజీల్ అనే యువకుడుచే ఓ పాజిటివ్ రక్తదానము చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆసిఫ్ నవాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన రియల్ హీరో ఫజీల్‌కి హృదయ పూర్వక ధన్యవాధములను డా.మైనుద్దీన్ చెప్పారు.

## పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యం

- ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్య మని ఎం ఎల్ ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మండీల వద్ద నజీరియా మసీదు లోముస్లిం సోదరులతో కలసి శ్రీకాంత్ రెడ్డి నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. అరటికాయల మండీ లలో ఎస్ అన్వర్ బాష(అంగూర్ భాయి )ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయత సహృద్భావాల పరస్పర ధోరణికి , విశాల ఆలోచన దృక్పధానికి నిదర్శం ఇఫ్తార్ అని అన్నారు.ముస్లిం సోదరులు తో కలిసి ఆయన నమాజ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్, గౌస్ ఖాన్,ఎస్ ఎస్ పి ఎస్ రిజ్వాన్,ఎస్ పి ఎస్ జబీఉల్లా, అన్నా సలీం,రియాజుర్ రెహమాన్ ,కలకడ మియా, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో మోసం దగా చేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దుద్యాల గ్రామంలోని పలు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి వైసిపి అవలంబిస్తున్న అవినీతి అరాచక పాలనను వివరించారు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం కృషి చేయాలని ప్రజలను కోరారు. నాలుగేళ్లుగా గ్రామాలలో అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని కనీసం పల్లెల్లో రోడ్లు కూడా సక్రమంగా లేవన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. నిరుద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా వైసీపీ పాలన సాగుతోందన్నారు. మద్యపాన నిషేధమని చెప్పి లేని మద్యం బ్రాండ్లను సృష్టించి రసీదు కూడా ఇవ్వకుండా కోట్ల రూపాయల్లో మద్యం వ్యాపారం చేస్తున్నారని తెలియజేశారు కల్తీ మద్యంతోయువతను పెడదోవ పట్టారని . ఎంతోమంది మృతికి కల్తీ మద్యం కారణమైందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం రద్దుల ప్రభుత్వమే గాని పద్దుల ప్రభుత్వం కాదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి విద్యుత్ చార్జీలు పెంచి రైతులను నట్టేట ముంచుతోందన్నారు. ప్రాజెక్టులపై తట్టెడు మట్టి గాని వేసిన పాపాన పోలేదన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు చిన్న రెడ్డయ్య యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ మల్లు విష్ణువర్ధన్ రెడ్డి టిడిపి నాయకులు నూరు ఎకరాల రంగారెడ్డి కొండారెడ్డి సహదేవ మధు రెడ్డి దుద్యాల రమేష్ రెడ్డి పలువురు టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పీలేరులో ఫుడ్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

- ఫలించిన సలహా మండలి సభ్యుడు బోదేషావలి కృషి
- స్థల కేటాయింపు కోసం తహసీల్దారును కలిసిన డీహెచ్ రవిచంద్ర

**విశాలాంధ్ర-పీలేరు:** గత కొన్నేళ్లుగా కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోయిన పీలేరులో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ఎట్టకేలకు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. పీలేరు మండలం వేపులబైలు, దొడ్డిపల్లె, ముదుపులవేముల పంచాయ తీల్లో విస్తరించి ఉన్న ఏపీఐఐసీ లే-ఔట్ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు 30 ఎకరాల భూమి అవసరమని, వెంటనే భూమిని గుర్తించమని జిల్లా ఉన్నతాధికారులు పీలేరు తహసీల్దారును ఆదేశించారు. అంతే కాకుండా జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్ర బుధవారం ఈ మేరకు పీలేరు తహసీల్దారు రవిని కలిసి భూముల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియలో కదలిక వచ్చినట్టేనని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ ్యుడు బోదేషావలి తెలిపారు. పీలేరు ఏపీఐఐసీలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 2014 నుంచి ఇప్పటి వరకు అనేక మంది రాజకీయ నేతలు అనేకమారు హామీలు గుప్పించారు. అయితే అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో ఈ %×అ 7, జవశ్రీ% 2150రెడ్డి, సభ్యుడు బోదేషావలి, అప్పటి జేసీ తమీమ్ అన్సారియా కలెక్టర్పై ఒత్తిడి చేశారు. దీంతో ఆయన మరోమారు భూపరిశీలన ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఉద్యాన శాఖాధికారి (డీహెచ్) రవిచంద్ర బుధవారం పీలేరుకు వచ్చి భూపరిశీలన పనులను వేగవంతం చేయాలని తహసీల్దారు రవిని కోరారు. ఈ నెల 17న పీలేరులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.. జిల్లా కలెక్టర్ గిరీషా పర్యటన ఉన్నందున ఆ పనుల్లో బిజీగా ఉన్నామని, ఆ కార్యక్రమం పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిసా మని తహసీల్దారు రవి డీహెచ్కు తెలిపారు. ఈ సందర్భంగా డీహెచ్చీ రవిచంద్ర, బోదేషావలి విలేఖరులతో మాట్లాడుతూ. రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు రూ.300 కోట్లతో మామిడి, జామ, దానిమ్మ, బొప్పాయితోపాటు మరికొన్ని పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, అది పీలేరులో కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని, ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలోని రైతాంగ పంటలకు మంచి ధరలు లభించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.పీలేరు ఏపీఐఐసీలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 2014 నుంచి ఇప్పటి వరకు అనేక మంది రాజకీయ నేతలు అనేకమార్లు హామీలు గుప్పించారు. అయితే అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో ఈ ప్రాంతంలోని నిరుద్యోగులు దానిపై ఆశలు వదులుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల విభజన తరువాత ఏర్పాటు చేసిన అన్నమయ ్య జిల్లా వ్యవసాయ మండలిలో సభ్యుడు, పీలేరు వాసి, ప్రకృతి వ్యవసాయ నిపుణుడు అయిన బోదేషావలి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుపై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. సలహా మండలి సమావేశాల్లోనూ పలుమార పై ఈ విషయాన్ని లేవనెత్తి పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులను ఒప్పించారు. దీంతో ఏపీఐఐసీ -ఔట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిశ్రమలు గుర్తించాల్సిందిగా గతంలో జిల్లా కలెక్టర్ పీఎస్ గిరీషా పీలేరు. తహసీల్దారు రవిని ఆదేశించారు. ఆ భూములను ఇతర అవసరాల కోసం వినియోగించుకోవడంతో పరిశ్రమ అంశం మరుగ అనపడిపోయింది. ఎంఎల్సీ ఎన్నికల ముందు జరిగిన సలహా మండలి సమావేశాల్లో సలహా మండలి అధ్యక్షుడు సుకుమార్ రెడ్డి, సభ్యుడు బోదేషావలి, అప్పటి జేసీ తమీమ్ అన్సారియా కలెక్టర్పై ఒత్తిడి చేశారు. దీంతో ఆయన మరోమారు భూపరిశీలన ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఉద్యాన శాఖాధికారి (డీహెచ్ వో) రవిచంద్ర బుధవారం పీలేరుకు వచ్చి భూపరిశీలన పనులను వేగవంతం చేయాలని తహసీల్దారు రవిని కోరారు. ఈ నెల 17న పీలేరులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పర్యటన ఉన్నందున ఆ పనుల్లో బిజీగా ఉన్నామని, ఆ కార్యక్రమం పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిసా మని తహసీల్దారు రవి డీహెచ్వకు తెలిపారు. కార్యక్రమంలో పీలేరు హెచ్వో స కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న నూతన ఎస్పీ దంపతులు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారిని అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ గంగాధర్ రావ్ కుటుంబ సమేతంగా దర్శించు కొన్నారు. వీరికి ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో రమణారెడ్డఇలు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి విశేషపూజలు చేయించి స్వామి వారి విశిష్ట గురించి ఆలయ అర్చకులు వివరించి స్వామి వారి సన్నిధానం లో దుష్యాల వాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు రత్నశేఖర్ రెడ్డి, నాగభూషణం, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అన్ని లేఅవుట్లలో వాటర్ సప్లై కల్పించాలి

- బోర్ వెల్ ఎలక్ట్రికల్ కనెక్షన్ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలి
- అడిగిన వాళ్లకు వెంటనే విద్యుత్ కనెక్షన్ మీటర్ ఇవ్వండి
- అలసత్వం వహిస్తే మాత్రం సహించలేదు చర్యలు తప్పవు
- వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**పేదల కోసం పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఇళ్లకు సంబంధించిన వైయస్సార్ జగనన్న కాలనీలలోని అన్ని లేఅవుట్ లలో నీటి సరఫరా పనులు వేగవంతం చేసి నీటి సదుపాయం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో వైయస్సార్ జగనన్న కాలనీలలోని అన్ని లేఔట్లలో నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ పెండింగ్ తదితర పనులు పురోగతిపై హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ.... ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం అన్ని లేఔట్ లో వాటర్ సప్లై ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. పీలేరు 14 లేవుట్ లు, గుర్రంకొండ 2, కె.వి.పల్లి 6, తదితర మండలాల్లోని లేఔట్లలో నీటి సదుపాయం కల్పించాల్సి ఉందని, ఆ పనులు పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయా లేఔట్లలో బోర్ తో పాటు పైప్లైన్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. వచ్చే బుధవారం కల్లా రాజంపేటలో నీటి సరఫరా పనులు పెండింగ్లో ఉండకూడదన్నారు. బోరుకు ఎలక్ట్రికల్ కనెక్షన్ పెండింగ్ లేకుండా త్వరగా చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. కొత్త కాలనీలలో వాటర్ సప్లై శాంక్షన్ చేసి పనులు త్వరగా ప్రారంభించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. దాదాపు 18 వేల ఇల్లు నిర్మాణం పూర్తి



అయ్యాయని, 5000 వేల ఇళ్లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్ మీటర్ ఇచ్చారని, అడిగిన వాళ్లకు వెంటనే విద్యుత్ కనెక్షన్ మీటర్ ఇవ్వాలన్నారు. వచ్చే నెలలోగా రాష్ట్రంలో 5 లక్షల ఇల్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించాలని ఉన్నారని, ఆదిశగా అధికారులందరూ బాధ్యతగా ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సో హౌసింగ్ పిడి శివయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, పబ్లిక్ హెల్త్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యయ,రిటైర్డు,కాంట్రాక్టు ఔట్ సోర్సింగు ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని, ఆవేదనను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషిచేయాలని లేదంటే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదు అని అమరావతి అన్నమయ్య జిల్లా ఏపీజేఏసీ అధ్యక్షుడు నరసింహకుమార్ తెలిపారు. ఏపిజెఏసి రాష్ట్రకమిటీ ఇచ్చిన మలిదశ ఉద్యమ కార్యచరణలో బాగంగా బుదవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా కేంద్రాలలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో బాగంగా కడప కలెక్టరేట్ వద్ద బుధవారం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పై ఏపిజెఏసి అమరావతి అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో చైర్మన్ నరసింహ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సంబంధించి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపైన, రాష్ట్రంలో ఉన్న నాలుగు లక్షలు పెన్షనర్లు కు ఉన్న ఇబ్బందులు, సమస్యల పైన పిబ్రవరి 13 న ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర కమిటీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికిచ్చిన 50 పేజీల మెమోరాండంలో ఉన్న సమస్యలను పరిష్కారించాలని తెలిపారు. ఇచ్చిన మెమోరాండం మార్చి 7 న మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వఉన్నతాధికార్లతో జరిగిన సమావేశంలో చర్చలు సందర్భంగా ఇచ్చిన హామీలలో సరైన స్పష్టత ఇవ్వలేదన్నారు. ఆ రోజు ఇచ్చిన హామి మేరకు ఉద్యోగులకు సంబందించిన ప్రభుత్వం వాడుకున్న డబ్బులు సంబందించి మరియు ఆర్టీసి ఉద్యోగులకు ఓ.టిలు, మెడికిల్ రీ ఎమ్బర్స్ మెంటు,ఇ.హెచ్.యస్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన భకాయిలు కొంతమేరకైనా మా పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం చెల్లింపులు చేసిందన్నారు. అందులకు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తున్నామని అయితే ఆ చెల్లింపులలో బాగంగానే అసలు వాస్తవానికి ప్రభుత్వం ఉద్యోగులకు సంబందించిన డబ్బులు ఎన్నివేలకోట్లు వాడుకున్నారు, ఇంకా ఎన్నివేల కోట్లు చెల్లింపులు చేసారు, ఇంకా ఎంత బకాయిలు ఉన్నారు ఎర్నిడ్ లీవులకు ఎంత చెల్లించాల్సి ఉంది. పెండింగు ఉన్న నాలుగు డిఏ అరియర్సుకు ఎంత చెల్లించాలి, పిఆర్సీ అరియర్సుకు ఎంత చెల్లించాలి, పెండింగ్ లోవున్న మూడు కొత్త డిఏలు మరియు పెన్షనర్లకు చెల్లించాల్సిన డి.ఏ లు ఎప్పటిలోగా ఇస్తారో వీటన్నింటిపై అంశాలవారి వ్రాతపూర్వకంగా ఏది ఎప్పుడు చెల్లిస్తారో కూడా

టైమ్ షెడ్యూల్ అడిగితే దానిపై ఇంతవరకు స్పష్టత ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అనంతరం మునిసి పల్ సంఘం అధ్యక్షులు, ఏపీజేఏసీ అన్నమయ్యా జిల్లా సెక్రటరీ మల్లిఖార్జున మాట్లాడు తూ అంతే కాకుండా మార్చి24 న కార్డులు ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉపయోగం లేకుండా పోతున్నాయి దీనిపై చర్యలు తీసుకొని మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వం ఉద్యోగుల వైద్యం డబ్బులు నెలానెలా రికవరీ తీసుకొని కూడా సరైన వైద్యం అందడంలేదన్న ఆరోపణలపైన, పిఆర్సీ అరియర్సును రిటైర్ అయిన తరువాత ఇస్తామంటున్న అంశాలపై స్పష్టంగా ఉద్యోగ సంఘాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ ఆరోజు అంగీకరించిన అంశాలపై కూడా ఇంతివరకు లిఖితపూర్వకంగా ఇవ్వకపోవడం వల్లనే ఈ ఉద్యమ కార్యచరణ మలిదశకు చేరిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులు/పెన్షనర్లు సమస్యలు పరిష్కారంలో చిన్న చూపుతో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా త్వరితగతిన సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగులలో ఉన్న సహనం కోల్పోయి ఉద్యమం ఉదృతం అయ్యేఅవకాశాలు ఉంటాయని, ఈ ఉద్యమం వలన ప్రభుత్వానికీగాని,ప్రజలకు గాని ఎవరికి ఎటువంటీ ఇబ్బందులు వచ్చినా సరే దాని పర్యావసానాలు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని సెక్రటరీ మల్లికార్జున గారు అన్నారు. ఈ ధర్నాకార్యక్రమంలో రెవిన్యూ అసోషియేషన్ సభ్యులు జనార్దన్ రాజు, అరవింద కిషోర్, రామాంజులు, జయసింహ, జనార్దన్ రెడ్డి, సురేష్ బాబు, హేమంత్, పాములేటి, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులునరసయ్య గారు, అన్నమయ్య జిల్లా అధ్యక్ష శ్రీ నాగభూషణం రెడ్డి గారు, తోపాటు జిల్లాలో డిపోలకు చెందిన రీజనల్ కమిటీ సభ్యులు, డిపో అధ్యక్ష,కార్యదర్శులు గ్యారజీ కార్యదర్శులు తదధితరులతో పాటు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సెక్రటరీ ధనుంజయ రెడ్డి, మునిసిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అధికసంఖ్యలో ఉద్యోగులు పెన్షనర్లు పాల్గొన్నారు.

## రామరాజ్యంలా జగన్ పాలన..

- సీఎం జగన్ పాలన వైపు దేశమంతా చూస్తోంది..
- పేదల బాగోగుల కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారు..
- గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**రామరాజ్యంలా జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం చిన్నమండెం మండలం దేవగుడిపల్లె గ్రామంలోని రాజీవ్ కాలనీ, హరిజన వాడ, జల్లావాండ్లపల్లె,కొండమూల లలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం లో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీకాంత్ రెడ్డి ఇంటిటికెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ,ప్రజలను ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడన్నర ఏళ్లలో మిగిలిపోయే సువర్ణఘట్టాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారన్నారు.అర్హతే ఆధారంగా ప్రజల చెంతకే సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందిస్తున్నా రన్నారు.జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి మాట్లాడుతూ జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు.అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందు తున్నాయన్నారు.

**దళితోద్ధారకుడు సీఎం జగన్:** దేవగుడిపల్లె కాలనీ లోఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ దేవనాథ రెడ్డి లకు ఇంటింటా అపూర్వ స్వాగతాలు లభించాయి.దళిత మహిళలు, ప్రజలు కర్పూర హారతులుపట్టి, గజమాలలు వేసి ఆత్మీయంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు.జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవ్వరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దళితు ల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితోద్ధారకుడుగా పేరొందారంటూ హరిజన వాడ వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుంటారని మాట్లాడి తమను అవమానించారని వారు గుర్తుచేశారు. తామెప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా హరిజనవాడ వాసులు శ్రీకాంత్ రెడ్డి కి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ రమణ, బాబు రెడ్డి, భాస్కర్ రెడ్డి, జయశంకర్ రెడ్డి,రఘునాథ రెడ్డి,చంద్ర, రాజా, కృష్ణారెడ్డి,నీరంజన్ రెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఎజాస్ అలీ ఖాన్,సర్పంచ్ నజీర్ అహమ్మద్, గోపీ,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుచుక్కా అంజనప్ప, కో ఆప్షన్ సభ్యుడుగౌస్ సాబ్, ఎంపీటీసీలు రమేష్, రమణ,శ్యామ్,వెంకటప్ప నాయుడు, రెడ్డెప్ప, సర్పంచులు జగన్నాథ్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, దామోదర్,లక్ష్మీ రెడ్డి, ఆఫ్రోజ్,మాజీ సర్పంచ్ సలీం, వైసీపీ నాయకులు షారుల్లా, జహీర్ ఖాన్,బురన్ ఖాన్,ఏకా, సాదిక్, సుదర్శన్ బాబు,శేషా రెడ్డి, సజాద్ ,గురివి రెడ్డి, సైఫ్ అలీ ఖాన్,నారాయనప్ప, సిద్దయ్య,అజరు,తిరుపతి నాయుడు, రాజన్న,రామచంద్ర రెడ్డి,అంజి, వాసు, రేడేన్న మల్లి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది,గ్రామ వలేంటరీలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రక్తదానం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:**లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి హరిజనవాడ కు చెందిన ఓ మహిళకు యాక్సిడెంట్ జరిగి కాలు విరిగిపోగా ఆమె ఆపరేషన్ కొరకు రక్తం అవసరం కాగా క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ వి హరిష్ చంద్రకి తెలియడంతో ఆయన మిత్రుడు సి మదన్ మోహన్ చేత రక్త దానం చేయించడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అపోహలు నమ్మకుండా స్వచ్ఛందంగా వెళ్లి రక్తదానం చేయాలని ఒకరి రక్త దానం మరొకరి ప్రాణదానం అవుతుందని ప్రతి ఒక్కరు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి హరీష్ చంద్ర పేషంట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.